ChimataMusic.com
Patha Patala Parnasala

# నిన్నే నిన్నే తలచుకుని.. నిద్దురపొద్దులు మేలుకుని

చిత్రం: పెళ్ళిచూపులు (1983)

పాడినవారు: బాలు, సుశీల

సంగీతం : కె.వి. మహదేవన్

గీత రచయిత: ఆచార్య ఆత్రేయ

---

పల్లవి:

నిన్నే నిన్నే తలచుకుని.. నిద్దురపొద్దులు మేలుకుని

నిన్నే నిన్నే తలచుకుని.. నిద్దురపొద్దులు మేలుకుని..

ఎన్నోనాళ్ళు.. ఎన్నో ఏళ్ళు ఉన్నా నువ్వే వస్తావని

వస్తే ప్రాణం వస్తుందని.. నువ్వొస్తే ప్రాణం వస్తుందని

ChimataMusic.com
Patha Patala Parnasala

నిన్నే నిన్నే తలచుకుని.. నిద్దురపొద్దులు మేలుకుని..

ఎన్నోనాళ్ళు.. ఎన్నో ఏళ్ళు ఉన్నా నువ్వే వస్తావని

వస్తే ప్రాణం వస్తుందని.. నువ్వొస్తే ప్రాణం వస్తుందని

(ఇలా ఇద్దరం ముద్దర్లు వేస్తే దేవుడు చల్లగా చూస్తాడు.. మనసిచ్చిన వాడితో  పెళ్ళవుతుంది!)

చరణం 1:

కిట్టయ్యంటే నువ్వేనని.. పిల్లనగ్రోవి నేనేనని

పెదవులపైనే ఉండాలని.. పదములు ఎన్నో పాడాలని

కిట్టయ్యంటే నువ్వేనని.. పిల్లనగ్రోవి నేనేనని

పెదవులపైనే ఉండాలని.. పదములు ఎన్నో పాడాలని

బృందావనం తగదనీ.. అందరితో తగువనీ

బృందావనం తగదనీ.. అందరితో తగువనీ
యమునదాటి వెళ్ళాలని వేచివున్న వెర్రిదాన్ని

నిన్నే నిన్నే తలచుకుని.. నిద్దురపొద్దులు మేలుకుని..
ఎన్నోనాళ్ళు.. ఎన్నో ఏళ్ళు ఉన్నా నువ్వే వస్తావని
వస్తే ప్రాణం వస్తుందని.. నువ్వొస్తే ప్రాణం వస్తుందని

చరణం 2:
సీతమ్మంటే నువ్వేనని.. రాముడు నేనై ఉండాలని
రావణుడెవ్వడు రారాదని.. రామాయణం కారాదని

సీతమ్మంటే నువ్వేనని.. రాముడు నేనై ఉండాలని
రావణుడెవ్వడు రారాదని.. రామాయణం కారాదని

ChimataMusic.com
పగలు పగలు అనుకుని.. రాత్రి రాత్రి కలగని
పగలు పగలు అనుకుని.. రాత్రి రాత్రి కలగని
Patha Patala Parnasala
కలే నిజం అవుతుందని కాచుకున్న పిచ్చివాణ్ణి

నిన్నే నిన్నే తలచుకుని.. నిద్దురపొద్దులు మేలుకుని..
ఎన్నోనాళ్ళు.. ఎన్నో ఏళ్ళు ఉన్నా నువ్వే వస్తావని
వస్తే ప్రాణం వస్తుందని.. నువ్వొస్తే ప్రాణం వస్తుందని

ఆ హా హాహా ఆహాహా.. అ ఆ హా హాహా ఆహాహా